4. జీవ నియంత్రణ శిలీంధ్రాలైన ఒవేరియా 5 గ్రా॥ 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

5. పురుగు మందులు ఫిప్రోనిల్ 80 డబ్ల్యూ.జి. 40 గ్రా॥ ఎకరానికి (0.2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి) లేదా 40% ఇమిడక్రోప్రీడ్ – ఫిప్రోనిల్ 40% డబ్లూ.జి. 40 గ్రా॥ ఎకరానికి (0.2 గ్రా॥ లీటరు నీటికి) మార్చి మార్చి నాలుగు రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవడం ద్వారా ఈ పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు.

6. మొక్కలను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతమునకు తలించినప్పుడు కూడా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

7. మిరప పంటను ఆశించే కొత్తరకం తామర పురుగులను నివారించడం కోసం రైతు సోదరులందరూ కలిసి సామూహికంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించినట్లైతే వీటిని అదుపులో ఉంచవచ్చు.



పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం

**కృషి విజ్ఞాన కేంద్రం**

మామునూర్, వరంగల్ జిల్లా.

పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం

# కృషి విజ్ఞాన కేంద్రం

**మామునూర్, వరంగల్.**

## మిరప పంటలో నల్ల తామర పురుగుల సమగ్ర సస్య రక్షణ చర్యలు










**డా॥ రాజు** – సస్య రక్షణ శాస్త్రవేత్త

**డా॥ సి.హెచ్. సౌమ్య** – సేద్య విభాగము శాస్త్రవేత్త

**డా॥ ఎన్. రాజన్న** – ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మరియు ప్రదాన శాస్త్రవేత్త

ముద్రణ – గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా

తెలంగాణ రాష్ట్రంలో మిరప పంటను 85,000 హెక్టార్లలో సాగు చేయుచు 3.28 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడిని రైతులు పొందుచున్నారు. దీనిని ప్రధానంగా వరంగల్ మురుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్ మొదలైన జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంగా పండిస్తున్నారు. సాధారణంగా మిరపలో తామరపురుగులు (పై మడత), ఎర్రనల్లి (క్రింది మడత), పెను బంక, పూత పురుగు. శనగపచ్చ పురుగు, పొగాకు లద్దె పురుగులు, పచ్చ రబ్బరు పురుగు, వేరు పురుగు మరియు నులి పురుగులు ఎక్కువగా ఆశించి నష్టం కలుగుజేస్తాయి. సాధారణంగా వచ్చే తామర పురుగు క్సిరబోత్రిపస్ డోరసాలిస్ అంటారు. ఈ పురుగులు మిరపలో ఆకుల నుండి రసం పీల్చుపై ముడుత కలుగజేస్తాయి. కాని గత రెండు సంవత్సరాలుగా మనకు కొత్త కలుగజేస్తున్నాయి. ఈ కొత్త రకం తామర పురుగులు మొదట 2015 సంవత్సరంలో మన దేశానికి ఇండోనేషియా నుంచి వచ్చాయి.

## 1. కొత్త రకం తామర పురుగులు నష్టపరిచే విధానం.


పూతను ఆశించిన తామర

సాధారణ తామర పురుగులు ఆకుల నుండి రసాన్ని పీల్చడం వలన ఆకుల అంచులు వెంబడి ముడుచుకుంటూ ఆకులు పైకి ముడుచుకుంటాయి. ఇవి బస్ నెక్రోసిస్ (Bud Necrosis) మరియు టమాట స్పాటెడ్ విల్ట్ వైరస్ (TSWW) అనే వైరస్ తెగుళ్ళను కూడా వ్యాప్తి చేస్తాయి. కాని కొత్త రకం తామర పురుగులు పూల పైన, ఆకుల పైన మరియు కాయలపై ఆశించి రసాన్ని పీలుస్తాయి. వీటి సంఖ్య పూల పైన దాదాపు 25–30 సంఖ్యలో గమనించడం జరిగింది. పూరెక్కల నుండి మరియు కేసరాల నుండి రసాన్ని పీల్చడం వలన పూలు ఎండిపోతాయి మరియు కాయ ఏర్పడదు. అలాగే ఇవి టొబాకోస్ట్రీక్ వైరస్ (Tobacco Streak Virus) అనే వైరస్ తెలుగలను వ్యాప్తి చేస్తాయి. పురుగులు ఒకేసారి ఎక్కువ సంఖ్యలో మిరప పంటను ఆశిస్తూ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నది.

## 2. నల్ల తామర పురుగులు ఆశించే ఇతర పంటలు


నష్ట పరిచిన పువ్వు

మిరప పంటతోపాటు టమాట, ఆలుగడ్డ, వంకాయ లాంటి ఇతర సోలనేసీ కుటుంబానికి చెందిన పంటలను, ఆవాలు, ప్రొద్దు తిరుగుడు, పెసర, చిక్కుడు, బంతి మరియు నువ్వులు వంటి పంటలలో కూడా ఆశించే అవకాశం ఉంది. తెలంగాణాలో మిరప పంటలో ఈ పురుగుని నవంబర్ మొదటి వారం నుండి ఎక్కువగా గమనించడం జరుగుతుంది.

## 3. పురుగును గుర్తించే లక్షణాలు




కొత్త రకం తామర పురుగులు 1 మిల్లీ మీటరు కన్నా తక్కువ పరిమాణంలో ఉండి, నలుపు రంగులో సన్నగా పొడవుగా ఉంటాయి. ఆడ పురుగులు నలుపు రంగులో, మగ పురుగుల కంటే పొడవుగా ఉంటాయి. మగ పురుగులు పసుపు రంగులో చిన్నవిగా ఉంటాయి. ఆడ పురుగులు ఎక్కువ సంఖ్యలో ఉంటాయి.

## 4. పురుగు యొక్క జీవిత చక్రం




తామర పురుగులు 15 నుండి 20 రోజులలో జీవత చక్రం పూర్తి చేసుకుంటాయి. తల్లిపురుగులు సుమారు 150 గుడ్లు పెడతాయి. వాటి నుండి పిల్ల పురుగులు రెండు దశలు పూర్తి చేసుకున్న తర్వాత కోశస్థదశ మట్టిలో లేదా రాలిన ఆకులలో జరుగుతుంది. వాటి నుండి తల్లి పురుగులు బయటకు వస్తాయి. తామర పురుగులలో పార్థినోజెనిసిస్ అనే పద్ధతి ద్వారా మగ పురుగులతో కలియకుండ తల్లి పురుగులు గుడ్లు పెట్టి పిల్ల పురుగులకు జన్మనిస్తాయి. ఇవి తక్కువ సమయంలో ఎక్కువ సంఖ్యలో ఉత్పత్తి జరిగే అవకాశం ఉంటుంది.

## 5. సమగ్ర సస్యరక్షణ చర్యలు

1. మిరప పంటలో ఎకరానికి 50 చొప్పున జిగురు అట్టలను అమర్చుకోవాలి. పసుపు రంగు జిగురు అట్టలకన్నా నీలి రంగు అట్టలు తామర పురుగులను ఎక్కువగా ఆకర్షిస్తాయి. ఇది రైతులు సామూహికంగా చేసుకోవాలి.
2. వేప నూనె 10,000 పి.పి.యం. 3 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. తల్లి పురుగులు గుడ్లు పెట్టకుండా వేప నూనె నివారిస్తుంది. దీనితోపాటు సర్ఫ్ లేదా స్టిక్కర్ 0.5 మి.లీ. లీటరు నీటికి కలిసి పిచికారి చేసుకోవాలి.
3. రైతులు సింథటిక్ పైరిథ్రాయిడ్స్ మరియు ఇతర రసాయనిక పురుగు మందులను తరచుగా పిచికారి చేయకుండా చూసుకోవాలి.